## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 62 | శుక్రవారం, మే 31, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8




## పత్తి, పచ్చిరొట్ట విత్తనాలకు ప్రత్యేక కౌంటర్లు..

**పంపిణీ సజావుగాచేసే బాధ్యత కలెక్టర్లదే**

**అందుబాటులో 68 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు**

**ఒకే కంపెనీ విత్తనాల్ని కోరడంతోనే సమస్య**

**అధికారులు నిత్యం విక్రయ కేంద్రాలను తనిఖీ చేయాలి: మంత్రి తుమ్మల**

హైదరాబాద్, మే 30 : పత్తి, పచ్చిరొట్ట విత్తనాలకోసం రైతులు ఒకేచోటకు అ?ధిక సంఖ్యలో వస్తే ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విత్తనాల పంపిణీ సజావుగా జరిగేలా పర్యవేక్షణ చేసే బాధ్యత జిల్లా కలెక్టర్లదేనన్నారు. గురువారం సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తుమ్మల మాట్లాడారు. జిల్లాల వారిగా ఇప్పటివరకు 68,16,967 పత్తి విత్తన

(మిగతా 2వ పేజీలో)



## కన్యాకుమారి చేరుకున్న ప్రధాని మోదీ..

45 గంటలు ధ్యానంలోనే..

2లో

# చర్చల దశలోనే ప్రభుత్వ లోగో మార్పు

రాష్ట్రగీతంగా 'జయ జయహే తెలంగాణ',, పూర్తి గీతం నిడివి 13.30 నిమిషాలు

సంక్షిప్త గీతం 2.30 నిమిషాలు మాత్రమే.. జూన్ 2న ఉత్సవాల్లో గీతావిష్కరణ

కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, ప్రజా సంఘాల నేతలతో భేటీలో సీఎం వెల్లడి



హైదరాబాద్, మే 30 : 'జయజయహే తెలంగాణ' గేయాన్ని రాష్ట్ర గీతంగా ఆమోదించిన ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో వెనకడుగు వేసింది. లోగోలో ఉన్నవి తీసేసి, లేనివి తీసుకొచ్చి పెట్టాలన్న సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం కావడం, విపక్షాలు, ఉద్యమకారులే కాకుండా సామాన్య ప్రజల నుంచీ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతోనే చిహ్నం విషయంలో రేవంత్‌రెడ్డి వెనక్కి తగ్గినట్టు తెలుస్తున్నది. అందులో భాగంగానే క్యాబినెట్‌లో చర్చించి వీటిపై నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గురువారం సచివాలయంలో కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణి, రాష్ట్ర మంత్రులు, సీపీఐ, సీపీఎం ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 'జయజయహే తెలంగాణ' గేయాన్ని రాష్ట్ర గీతంగా ఆమోదించినట్టు ప్రకటించారు. దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా జూన్ 2న ఈ గీతాన్ని ఆవిష్కరించి, జాతికి అంకితం చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్ర గీతంతోపాటు దశాబ్ది ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా కీరవాణి సంగీత సారథ్యంలోని యువ గాయకుల బృందం గీతాన్ని ఆలపించింది. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రెండు వెర్షన్లలో రూపొందించినట్టు రేవంత్‌రెడ్డి తెలిపారు. పూర్తి గీతం 13.30 నిమిషాలు ఉంటుందని, ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా మూడు చరణాలతో సంక్షిప్త గీతం 2.30 నిమిషాలు ఉంటుందని వివరించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఉద్యమకాలంలో అందరినీ ఉర్రూతలూగించిన, తెలంగాణ ఖ్యాతిని చాటిన గీతాన్ని భవిష్యత్తు తరాలు పాడుకునేలా అందరి ఆమోదంతోనే రాష్ట్ర గీతంగా ఆమోదించినట్టు తెలిపారు. కవి, రచయిత అందెశ్రీ ఇరవై ఏండ్ల కిందట రాసిన గీతాన్ని యథాతథంగా ఆమోదించినట్టు పేర్కొన్నారు. ఆసార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతంతోపాటు స్వరాలు కూడా కూర్చినట్టు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఈ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని తెలిపారు.

### చిహ్నం, తెలంగాణ తల్లిపై అసెంబ్లీలో చర్చిస్తాం

తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించామని, రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయించామని పేర్కొన్నారు. చిహ్నంపై రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి

(మిగతా 2వ పేజీలో)



## ప్రజా దీవెనలతో మళ్లీ మా ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది: సీఎం జగన్

గతేడాది ఇదే రోజున అధికారంలోకి వచ్చిన వైసీపీ

ప్రతి ఒక్కరికీ మంచి చేశామని సీఎం జగన్ వెల్లడి

రాబోయే రోజుల్లోనూ ఇదే మంచి కొనసాగిస్తామని స్పష్టీకరణ

2లో




## పోస్టల్ బ్యాలెట్‌పై సీఈవో ఇచ్చిన మెమోను వెనక్కి తీసుకున్నట్టు హైకోర్టుకు తెలిపిన ఈసీ!

2లో

పోస్టల్ బ్యాలెట్ అంశంపై హైకోర్టును ఆశ్రయించిన వైసీపీ



## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగత ఆహ్వానం

2లో

# చిహ్నంలో చార్మినార్‌ను తొలగించడం హైదరాబాదీలను అవమానించడమే: కేటీఆర్

రాజకీయ కుట్రతోనే చిహ్నంలో మార్పులు

రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు

సోనియాను బలిదేవత అంటూ రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలను ప్రజలు మరిచిపోలేదు

ఉద్యమకారుల్ని పొట్టనబెట్టుకున్న కాంగ్రెస్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

చార్మినార్ వద్ద బీఆర్ఎస్ నేతల నిరసన



2లో

# కౌంటింగ్ కేంద్రాల్లో అలజడి సృష్టిస్తే వెంటనే అరెస్ట్ చేస్తాం: ముఖేశ్ కుమార్ మీనా

ఏపీలో జూన్ 4న ఓట్ల లెక్కింపు

మచిలీపట్నంలో కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఏపీ సీఈవో

కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వెల్లడి

అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఈ విషయం గమనించాలని స్పష్టీకరణ



జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకుని, ఏపీ ఎన్నికల అధికారి (సీఈవో) ముఖేశ్ కుమార్ మీనా రాష్ట్రవ్యాప్తంగా ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. నేడు మచిలీపట్నంలో కృష్ణా యూనివర్సిటీ వద్ద కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం

(మిగతా 2వ పేజీలో)

# పత్తి, పచ్చిరొట్ట విత్తనాలకు ప్రత్యేక కౌంటర్లు



ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మిగిలిన ప్యాకెట్లు కూడా జూన్ 5 నాటికి జిల్లాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు నిత్యం పత్తి విత్తనాల విక్రయకేంద్రాలను పరిశీలించాలని సూచించారు. జీలుగ, జనుము విత్తనాలను సరఫరాచేసే కేంద్రాలను కూడా తనిఖీలు చేయాలని ఆదేశించారు. విత్తన కంపెనీల ప్రతినిధులు కూడా కొరతలేకుండా ప్రణాళిక చేసుకోవాలని మంత్రి సూచించారు. గత వారంలో కురిసిన వర్షాలతో రైతులు దుక్కులు చేసుకొని సిద్ధంగా ఉన్నారని.. విత్తన కంపెనీల ప్రతినిధులు జూన్ ఐదో తేదీ వరకు పత్తి విత్తన ప్యాకెట్లను క్షేత్రస్థాయికి చేర్చాలని ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లాతోపాటు కొన్నిజిల్లాల్లో ఒకే కంపెనీకి చెందిన విత్తనాలను రైతులంతా కోరటంతోనే సమస్య ఎదురవుతున్నదన్నారు. యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం మార్కెట్లో లభ్యమవుతున్న పత్తి విత్తనాలు, హైబ్రీడ్ విత్తనాల దిగుబడి ఒక్కటేన న్నారు. అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రోజూ జిల్లావారిగా, కంపెనీలవారిగా పత్తి విత్తన ప్యాకెట్ల పంపిణీ, కొనుగోలు వివరాల నివేదికలు పరిశీలిస్తున్నామని తెలిపారు. పత్తి, పచ్చిరొట్ట విత్తనాల కొరతలేదని రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. ప్రభుత్వామోదిత దుకాణాల నుంచి విత్తనాలు కొనాలని, బిల్లులు భద్రపరుచుకోవాలని ఆయన సూచించారు.

**విత్తనాల కొరత లేదు.. ప్రతిపక్షాలది దుష్ప్రచారం: చిన్నారెడ్డి**

రాష్ట్రంలో అన్ని రకాల పంటల విత్తన నిల్వలు సరిపడా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ జి.చిన్నారెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఈ ఖరీఫలో పండించాల్సిన పంటలు, ప్రభుత్వ సన్నద్ధతపై గురువారం మంత్రుల క్వార్టర్స్‌లో మంత్రి తుమ్మలను కలిసి చిన్నారెడ్డి చర్చించారు. రైతులకు విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించే బాధ్యత ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లాల వ్యవసాయ అధికారులదేనని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులోకి తీసుకొచ్చిందని కాసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి తెలిపారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. రైతులు కోరిన మేరకు ఆయా కంపెనీల విత్తనాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. విత్తనాల కొరత అంటూ ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేశ్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల డిమాండ్ మేరకు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నకిలీ విత్తనాల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు.

**విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే పీడీ యాక్టు: సీఎస్**

హైదరాబాద్, మే 30 : రాష్ట్రంలో విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా, జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ ఉత్సవాలపై కలెక్టర్లతో గురువారం ఆమె టెలీకాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వానాకాలం సీజన్‌కు సంబంధించి గత సంవత్సరం కన్నా అధిక మొత్తంలో వివిధ రకాల పంటల విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విత్తనాల పంపిణీలో ఏవిధమైన ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అధిక డిమాండ్ ఉన్న పత్తి, సోయా, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు సరిపడా ఉన్నాయని వివరించారు. వీటితో పాటు జీలుగ విత్తనాలు కూడా కావాల్సినంతగా ఉన్నాయన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, విత్తన వ్యాపారుల గోదాములు, దుకాణాలను తనిఖీ చేయించాలని కలెక్టర్లను ఆదేశించారు. గోదాములు, విత్తన విక్రయ కేంద్రాల వద్ద పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను నియమించాలని ఆమె సూచించారు.

# కన్యాకుమారి చేరుకున్న ప్రధాని మోదీ..

## 45 గంటలు ధ్యానంలోనే..



చెన్నై: ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమిళనాడులోని తీర పట్టణం కన్యాకుమారి చేరుకున్నారు. అక్కడి ప్రసిద్ధ వివేకానంద రాక్ మెమోరియల్‌లో 45 గంటలపాటు సుదీర్ఘ ధ్యానం చేయనున్నారు. ముందుగా భగవతి అమ్మన్ ఆలయానికి వెళ్లి ప్రార్థనలు చేశారు మోదీ. ధోతీ తెల్లటి శాలువ ధరించిన ప్రధాని.. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు, మోదీకి పూజారులు ప్రత్యేక హారతి అందించారు. అలాగే ఓ శాలువ, అమ్మవారి ఫోటో, ప్రసాదాన్ని ప్రధానికి అందించారు. నేటి సాయంత్రంతో లోక్‌సభ ఎన్నికల ప్రచారం పూర్తిగా ముసిగింది. ర్యాలీలు పర్యటనలు, బహిరంగ సభలతో బిజీ బిజీగా గడిపిన ప్రధాని మోదీ కాస్త విశ్రాంతి తీసుకోనున్నారు. ఈ నేపథ్యంలోనే రెండు రోజులపాటు పూర్తిగా ధ్యానంలో మునిగిపోనున్నారు. మే 30 సాయంత్రం నుంచి జూన్ 1 సాయంత్రం వరకు దాదాపు 45 గంటల పాటు ఆయన ధ్యానం చేయనున్నారు. కాగా ఎన్నికల ప్రచారం ముగిశాక ప్రధాని మోదీ ఆధ్యాత్మిక యాత్రలకు వెళ్లడం ఇదేం తొలిసారి కాదు. 2019లో కేదార్‌నాథ్‌ను, 2014లో శివాజీ ప్రతాప్‌గఢ్‌ను సందర్శించారు.

**ప్రత్యేకత ఇదే..**

అయితే ఈ వివేకానంద రాక్ మెమోరియల్‌కు ఎంతో ప్రత్యేకత ఉంది. 132 ఏళ్ల క్రితం 1892 లో స్వామి వివేకానంద.. ఈ వివేకానంద రాక్ మెమోరియల్ ఉన్న ప్రాంతంలో ధ్యానం చేశారు. అందుకే ఆయనకు నివాళులు అర్పించేందుకు గుర్తుగా కన్యాకుమారిలో సముద్రంలో ఈ వివేకానంద రాక్ మెమొరియల్‌ను నిర్మించారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీ 2 రోజుల పాటు కన్యాకుమారిలో ఉండనుండటంతో ఆ ప్రాంతంలో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. దాదాపు 2 వేల మంది పోలీసులను మోహరించారు. గురువారం సాయంత్రం నుంచి జూన్ 1 వ తేదీ వరకు కన్యాకుమారిలో మోదీ ఉండనున్నారు. ఈ క్రమంలోనే భారత తీర రక్షక దళం, భారత నావికాదళం గట్టి నిఘా ఉంచాలని కోరింది. ఇదిలా ఉండగా ఏప్రిల్ 19న ప్రారంభమైన లోక్‌సభ ఎన్నికలు ఏడు దశల్లో జరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఆరు విడతల్లో ఎన్నికలు పూర్తి కాగా.. జూన్ ఒకటిన చివరి దశ ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ భావిస్తోంది.

# చిహ్నంలో చార్మినార్‌ను తొలగించడం హైదరాబాదీలను అవమానించడమే: కేటీఆర్

హైదరాబాద్ : కాంగ్రెస్ సర్కారు రాజకీయ కుట్రతోనే రాష్ట్ర రాజముద్రలో మార్పులు చేస్తున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. చిహ్నంలో చార్మినార్ చిత్రం లేకుండా చేయడమంటే హైదరాబాద్ ప్రజలను అవమానించినట్టేనని మండిపడ్డారు. తెలంగాణ రాజముద్ర నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్ చిత్రాన్ని తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నో పోరాటాలు, మరెన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మూర?ంగా నిర్ణయాలు తీసుకుంటున్నదని విమర్శించారు. చారిత్రక ఆనవాళ్ల విషయంలో కాంగ్రెస్ సర్కారు రాద్ధాంతం చేస్తున్నదని ఫైరయ్యారు. రాష్ట్ర ముద్రలో మార్పుల నేపథ్యంలో మాజీ మంత్రులు పద్మారావుగౌడ్, పొన్నాల లక్ష్మయ్య, కేశవరావు, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పార్టీ శ్రేణులతో కలిసి గురువారం కేటీఆర్ చార్మినార్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఉద్దేశపూర్వకంగానే చిహ్నంలో మార్పులు చేస్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ అంటే అందరికీ గుర్తుకు వచ్చేది చార్మినార్ అని చెప్పారు.

**సోనియాను బలిదేవతన్న రేవంత్‌ను మర్చిపోలే**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాను బలిదేవత అని రేవంత్‌రెడ్డి విమర్శించిన విషయాన్ని ఆయన మరిచిపోయినా.. తెలంగాణ ప్రజలు మరిచిపోలేదని కేటీఆర్ గుర్తుచేశారు. ఎంతో మంది ప్రాణాలు తీసుకోవడానికి కాంగ్రెస్ కారణం అనే విషయాన్ని కూడా అమరుల కుటుంబాలు ఇంకా మరువలేవని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్‌కు కనపడటం లేదా? అని నిలదీశారు. గ్లోబల్ ఐకానిక్‌గా ఉన్న చార్మినార్ చిత్రాన్ని రాజముద్ర నుంచి తొలగించాల్సిన అవసరం ఏమున్నదని ప్రశ్నించారు. లోగోలను మార్చి ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయవద్దని హితవుపలికారు. అంతగా మార్పులు చేయాలనుకుంటే అమరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను చేర్చుకోవాలని సూచించారు. తెలంగాణ చారిత్రక మౌలిక స్వరూపాన్ని తొలగించాలని చూడటం సరికాదని, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.



**చార్మినార్‌కు యునెస్కో అర్హతలు: కేటీఆర్**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చార్మినార్ చిత్రాన్ని పనికిమాలిన కారణాలను చూపుతూ రాష్ట్ర చిహ్నం నుంచి కాంగ్రెస్ సర్కారు తొలగించాలని చూస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా శతాబ్దాలుగా చార్మినార్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని గురువారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. చార్మినార్‌కు ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు పొందే అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు.



# తుది అంకానికి లోక్‌సభ పోరు

## ముగిసిన ప్రచార పర్వం.. రేపు చివరి విడత ఎన్నికలు

## 57 స్థానాలకు పోలింగ్.. జూన్ 4న ఫలితాల వెల్లడి

న్యూఢిల్లీ, మే 30: లోక్‌సభ ఎన్నికల సంగ్రామం తుది అంకానికి చేరుకుంది. ఎన్నికల ప్రచార పర్వానికి గురువారంతో తెరపడింది. మూడు నెలలుగా ప్రచారంలో తీరిక లేకుండా గడిపిన నేతలకు విశ్రాంతి లభించింది. హోరెత్తిన మైకులు మూగబోయాయి. జూన్ 1న జరగనున్న ఏడో, చివరి విడత ఎన్నికలకు గురువారం సాయంత్రంతో ప్రచార గడువు పూర్తయ్యింది. ఇవి చివరి విడత ఎన్నికలు కావడంతో మొత్తం ఈ లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. చివరి విడతలో భాగంగా 8 రాష్ట్రాల్లోని 57 స్థానాలకు శనివారం పోలింగ్ జరగనుంది. పంజాబ్‌లో 13 స్థానాలకు, హిమాచల్ ప్రదేశ్‌లో నాలుగు, ఉత్తరప్రదేశ్‌లో 13, పశ్చిమ బెంగాల్‌లో తొమ్మిది, బీహార్‌లో ఎనిమిది, ఒడిశాలో ఆరు, జార?ండ్‌లో మూడు సీట్లతో పాటు చండీగఢ్ స్థానానికి పోలింగ్ జరగనుంది. కాగా, ఇప్పటివరకు 28 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 486 స్థానాలకు పోలింగ్ ముగిసింది.

# చర్చల దశలోనే ప్రభుత్వ లోగో మార్పు

దాదాపు 500 నమూనాలు తమకు అందినట్టు చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్టు తెలిపారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహాలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక, కొండా సురేఖతో పాటు మాజీమంత్రి జానారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.




# పోస్టల్ బ్యాలెట్ పై సీఈవో ఇచ్చిన మెమోను వెనక్కి తీసుకున్నట్టు హైకోర్టుకు తెలిపిన ఈసీ!

పోస్టల్ బ్యాలెట్ పై అటెస్టేషన్ అధికారి సీల్ లేకపోయినా ఫర్వాలేదంటూ ఏపీ సీఈవో గతంలో ఇచ్చిన మెమోకు వ్యతిరేకంగా వైసీపీ ఏపీ హైకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. ఆ పార్టీ ఇవాళ ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం వాదనలు విన్నది. ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. పోస్టల్ బ్యాలెట్ అంశంలో గతంలో ఏపీ సీఈవో ఇచ్చిన మెమోను వెనక్కి తీసుకున్నట్టు ఈసీ నేడు విచారణ సందర్భంగా హైకోర్టుకు తెలిపింది. అయితే, పోస్టల్ బ్యాలెట్లపై తాజా మార్గదర్శకాలతో ఇవాళ మరో మెమో ఇవ్వడంపైనా వైసీపీ తరఫు న్యాయవాదులు అభ్యంతరం చేసినట్టు తెలుస్తోంది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారం(13ఏ)పై అటెస్టింగ్ అధికారి సంతకం చేసి... స్టాంప్ వేయకపోయినా ఫర్వాలేదని, అయితే తన హోదాను చేతిరాతతో రాయాలని... అలాంటి పోస్టల్ బ్యాలెట్లను ఆమోదించాలని గతేడాది ఈసీ పేర్కొంది. కానీ, ఇటీవల ఏపీ సీఈవో జారీ చేసిన మెమోలో... పోస్టల్ బ్యాలెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం ఉంటే చాలు... సీల్ లేకపోయినా ఫర్వాలేదు, హోదాను చేతిరాతతో రాయకపోయినా ఫర్వాలేదు అనే విధంగా మార్గదర్శకాలు ఉన్నట్టు తెలుస్తోంది. దాంతో... ఈసీ నిబంధనలు ఒకలా ఉంటే, ఏపీ సీఈవో మెమో మరోలా ఉందంటూ వైసీపీ ఏపీ హైకోర్టును ఆశ్రయించింది. ఇప్పుడీ మెమోను వెనక్కి తీసుకుంటున్నట్టు ఈసీ హైకోర్టుకు తెలిపిన నేపథ్యంలో, జూన్ 4న కౌంటింగ్ లో పోస్టల్ బ్యాలెట్లను ఏ విధంగా లెక్కిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగత ఆహ్వానం

హైదరాబాద్ : తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను అధికారికంగా, ఘనంగా నిర్వహించాలని సర్కార్ నిర్ణయించింది. ఇందుకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌ను వేదికగా ఎంచుకుంది. అయితే.. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా పలువురు లీడర్లను భాగం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా.. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా ఆహ్వానం పంపారు. జూన్ 2న పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించబోయే తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల అధికారిక కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానిస్తూ ప్రత్యేకంగా ఓ లేఖ సైతం రాశారు. ఈ మేరకు ఆ లేఖను మాజీ సీఎంకు అందజేసే బాధ్యతల్ని తన ప్రొటోకాల్ సలహాదారు హర్కర వేణుగోపాల్‌కు, డైరెక్టర్ అరవింద్ సింగ్‌కు సీఎం రేవంత్ సూచించారు. కేసీఆర్‌ను స్వయంగా కలిసి ఆ లేఖను అందించేందుకు గజ్వేల్ ఫామ్‌హౌస్‌కు వెళ్లారు సీఎంవో అధికారులు. స్వయంగా కేసీఆర్‌కు ఆహ్వాన పత్రికను, సీఎం రాసిన లేఖను అందజేసే యత్నం చేస్తున్నట్లు సమాచారం. కేసీఆర్‌తో పాటు మరికొందరు నేతలకు సైతం ఆహ్వానాలు పంపాలని సీఎం రేవంత్ ఆదేశించినట్లు సమాచారం.

# ప్రజా దీవెనలతో మళ్లీ మా ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది: సీఎం జగన్

**గతేడాది ఇదే రోజున అధికారంలోకి వచ్చిన వైసీపీ**

**ప్రతి ఒక్కరికీ మంచి చేశామని సీఎం జగన్ వెల్లడి**

**రాబోయే రోజుల్లోనూ ఇదే మంచి కొనసాగిస్తామని స్పష్టీకరణ**

గత ఎన్నికల్లో ఘన విజయం సాధించిన వైసీపీ ఇదే రోజున (మే 30) ఏపీలో అధికారంలోకి వచ్చింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సీఎం జగన్ సోషల్ మీడియాలో స్పందించారు. దేవుడి దయ, ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా ఐదేళ్ల కిందట ఇదే రోజున తమ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా ప్రతి ఒక్కరికీ మంచి చేశామని తెలిపారు. ప్రజలందరి దీవెనలతో మళ్లీ ఏర్పాటు కానున్న తమ ప్రభుత్వం ఇదే మంచిని కొనసాగిస్తుందని, సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు ముందుకేస్తుందని స్పష్టం చేశారు.

## కౌంటింగ్ కేంద్రాల్లో అలజడి సృష్టిస్తే వెంటనే

# అరెస్ట్ చేస్తాం: ముఖేశ్ కుమార్ మీనా

ఆయన మీడియాతో మాట్లాడారు. కౌంటింగ్ కేంద్రాల్లో అలజడి సృష్టిస్తే వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, సీఆర్పీఎఫ్ బలగాలతో భద్రత ఏర్పాటు చేశామని వివరించారు. అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఆయా అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు ఈ అంశాలను గమనించాలని అన్నారు. ఫలితాల వెల్లడి తర్వాత విజయోత్సవ ర్యాలీలు చేయకూడదని స్పష్టం చేశారు. ఇక, పోస్టల్ బ్యాలెట్ అంశంలో సీల్ పై ఫిర్యాదు వచ్చిందని, ఆ ఫిర్యాదు నేపథ్యంలో సీల్-సంతకంపై స్పష్టత ఇచ్చామని ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. ఈ విషయంలో అనుమానాలు నివృత్తి చేసేందుకే ఈసీ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఈసీ మరోసారి స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు.



## మద్యం ప్రియులకు అడ్డాగా మారిన... క్రీడా స్టేడియం?

### స్టేడియం లోపల ఒక ప్రక్క మందు బాటిళ్ళు... మరొక ప్రక్క రాళ్లు

### గ్రౌండ్లో ఇబ్బందులు.... పడుతున్నామని మార్నింగ్ వాకర్స్ ,క్రీడా కారుల ఆవేదన

### అధికారులు పట్టించుకోవాలని వేడుకోలు

తుంగతుర్తి ప్రతినిధి మే 30 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని క్రీడాకారుల మినీ స్టేడియంలో ఒక ఒక పక్క మందు ప్రియుల మద్యం బాటిళ్లు మరొక పక్క ఈ మధ్యకాలంలోనే రైతులకు కొనుగోలు కేంద్రంగా మార్చి ధాన్యం అమ్మకాలు సాగించి, సమయంలో రైతులు అక్కడనే రాళ్లు పడి వేయడం, సదరు కొనుగోలు యజమాని నిర్లక్ష్యంతో ఉదయం పూట గ్రౌండ్లో వాకింగ్ చేయడానికి వచ్చిన ప్రజలకు మరొక ప్రక్క క్రీడాకారులు ఆడుకోవడానికి రాళ్లు ఉండడంతో ఇబ్బందిగా మారుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మినీ స్టేడియం నేషనల్ హైవే కి దగ్గరగా ఉండటంతో రోడ్డుపై వెంట వెళ్లే వాహనదారులు, మరొక పక్క మండలంలో ఉన్న జులాయి గుంపు నియమ నిబంధన అతిక్రమించి రాత్రి వేళలో స్టేడియం లోకి వెళ్లి మద్యం సేవించి పైగా అక్కడే బాటిల్స్ వేయడం, కొంతమంది మత్తులో పగలగొట్టడం జరుగుతుంది. కావున మండల సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు తక్షణమే జరుగుతున్న సంఘటన పట్ల రాత్రివేళ నిఘా విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని వాకర్స్, క్రీడాకారులు, మేధావులు కోరుతున్నారు

## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా బొడిగె ఆనంద్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా మే.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం లింగరాజు పల్లి గ్రామానికి చెందిన బొడిగె ఆనంద్ గౌడ్ ను యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యునిగా జిల్లా పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్ నియమించారు.ఈ సందర్భంగా బొడిగె ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ తనను జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించిన బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సొంతగూటికి చేరిన AISB నేత



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మే 30 :హుజురాబాద్ పట్టణానికి చెందిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర మాజీ కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ ఈరోజు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీలేని పోరాటాలతో ఉద్యమాలు నిర్మించి పార్టీలో విద్యార్థి విభాగంలో కీలక బాధ్యతలు అప్పగించిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ లో తిరిగి పని చేయడం ఆనందంగా ఉందని అన్నారు.రానున్న రోజుల్లో బలమైన ఉద్యమాలు నిర్మించి పార్టీ పటిష్టతకు తనపై నమ్మకం ఉంచి మళ్ళీ పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ పెద్దలకు సూర్య కిరణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## భువనగిరిలో రోడ్డు ప్రమాదం కారు బోల్తా

యాదాద్రి భువనగిరి జిల్లా మే.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలో స్వర్ణగిరి ఆలయానికి వస్తుండగా వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది.స్థానికులు తెలిపిన ప్రకారం వివరాల ప్రకారం హైదరాబాదు నుండి వెళ్తున్న కారును భువనగిరి మండలం అనంతారం బ్రిడ్జిపై వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టగా కారు పల్టీ కొట్టింది.కారులో ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి.గాయాలైన క్షతగాత్రులను స్థానికులు ఆసుపత్రికి తరలించారు.ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## విద్యుత్ వైర్లు చోరీ చేస్తున్న వారిపై కేసు నమోదు

యాదాద్రి భువనగిరి జిల్లా మే.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణం హుస్సేనాబాద్ పరిధిలో గల ఇందిరమ్మ కాలనీ వద్ద విద్యుత్ వైర్లు దొంగతనం చేస్తున్న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులకు స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.ఎస్ఐ నాగరాజు వివరాల ప్రకారం ఇందిరమ్మ కాలనీ వద్ద కొత్త విద్యుత్ లైన్లు వేయగా ఉన్న వైర్లను దొంగలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని పోలీసులకు అప్ప చెప్పారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తుంగతుర్తి గిరిజన బాలికల గురుకులంలో బాలికలకు అందనంత దూరంలో సీఈసీ గ్రూపు విద్య

### సిఈసి గ్రూప్ కుఅవకాశం కల్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులు విజ్ఞప్తి



తుంగతుర్తి ప్రతినిధి మే 30 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రతి నియోజకవర్గానికి ఒక గిరిజన గురుకుల పాఠశాల కావాలనే సదుఉద్దేశంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2015 వ సంవత్సరంలో తుంగతుర్తి గిరిజన బాలికల గురుకుల కళాశాల ను ఏర్పాటు చేసి అందులో యంపీసీ, బైపీసీ, సిఈసి మూడు గ్రూపులను కేటాయించింది. అప్పటినుంచి ఇప్పటివరకు మూడు గ్రూపులు కొనసాగుతున్నాయి. .2015 నుండి ఇప్పటివరకు కొన్ని వందల మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించి పై చదువులకు వెళ్లారు . మండల కేంద్రంలో ఈ గ్రూపులు ఉండటం వల్ల మండల కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి గిరిజన బాలికలు చదువుకు దగ్గరై విద్యనభ్యసిస్తున్నారు.ఇదే గిరిజన గురకులం లేకపోయినట్లయితే 10వ తరగతి వరకు చదివించి ఆపై మా తల్లిదండ్రులు పెళ్లి చేసేటువంటివారు మేము చదువుకు దూరం అయ్యే వారం మధ్యలో చదువు ఆపేసేటువంటి పరిస్థితి ఉండేది కానీ ఈ గురుకులం ఇక్కడ ఉండడం వల్ల మాకు విద్య దగ్గర అయింది పై చదువులు చదువుకునేటువంటి అవకాశం మాకు మాతల్లిదండ్రులకు దక్కింది బాలికల గురుకులం అందుబాటులో ఉండటం వల్ల ఓ రెండు సంవత్సరాల పాటు విద్యను అభ్యసిస్తున్నము మాకు భద్రత తో పాటు పెళ్లి వయసుకు వచ్చేంతవరకు రెండు సంవత్సరాల విద్య ఉపయోగపడుతుంది. కానీ అసలు విషయం ఏంటంటే ఈ విద్యా సంవత్సరం తుంగతుర్తి గురుకులంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ మూడు గ్రూపులు ఉన్నాయి ఆ మూడు గ్రూపుల్లో అడ్మిషన్లు జరుగుచున్నవి స్పాట్ అడ్మిషన్లు మిర్యాలగూడ లోని అవంతిపురం బాలుర గురుకుల పాఠశాలలో ఈనెల 25వ తేదీన జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రెస్ నోట్ కూడా ఇవ్వడం జరిగింది.తీరా అక్కడకు వెళ్లేసరికి తుంగతుర్తి లో సీఈసీ గ్రూపు లేదు అక్కడ చేరాలనుకునే వాళ్లంతా చివ్వెంల గిరిజన గురుకులంలో చేరగలరని ఆర్ సి ఓ చెప్పడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు నిరాశ ఏర్పడింది .మేము తుంగతుర్తి సీఈసీ లోనే విద్యను అభ్యసిస్తాం తప్ప చివ్వెంలకు వెళ్లము మేము నివసించేటువంటి ప్రాంతానికి సూర్యాపేట సుమారు 70 కిలోమీటర్ల దూరం ఉంటుంది అదే తుంగతుర్తి అయితే మాకు 15 నుండి 20 కిలోమీటర్లు ఉంటుంది సుదూర ప్రాంతాలకు పంపించాలంటే మా తల్లిదండ్రులు పంపించలేరని దగ్గరైతే వ్యవసాయం చేసినటువంటి మా తల్లిదండ్రులు పంపడానికి సిద్ధంగా ఉన్నారు కావున మేము తుంగతుర్తి గిరిజన గురుకులంలో సీఈసీ గ్రూపులో చేరటానికి 15 నుండి 20 మంది ప్రస్తుతానికి సిద్ధంగా ఉన్నాం ఇంకా ఆ తర్వాత సప్లమెంటరీ 10వ తరగతి రిజల్ట్ వచ్చిన వాళ్ళు కూడా చేరడానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి అవకాశాన్ని అధికారులు ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే ఈ విషయాన్ని దురదృష్టి తో ఆలోచించి మమ్మల్ని రెండు సంవత్సరాలకు చదువులని దూరం చేయొద్దని ఇప్పుడు గ్రూపు తీసేయడం వల్ల ఇప్పుడు మేము ఆ తర్వాత వచ్చే మిగతా వాళ్ళు కూడా భవిష్యత్తు అంధకారం అవుతుందని ఈ గ్రూపు గతం లాగానే కొనసాగించాలని మీ అందరిని వేడుకుంటున్నామని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వాపోయారు ప్రిన్సిపల్ వివరణ మా పై అధికారుల ఆదేశానుసారం ప్రెస్ నోట్ ఇచ్చిన మాట వాస్తవమే అన్నారు. ఇక్కడ సిఇసి గ్రూపులో చేరాలని వచ్చే విద్యార్థులకు మా పై అధికారుల ఆదేశానుసారం చివ్వెంల గురుకులానికి పంపించమని తెలియజేశారు. అదే విషయాన్ని ఇక్కడికి వచ్చిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు అదే విషయాన్ని తెలియజేశాను.

# పత్తాలేని స్పెషల్ ఆఫీసర్లు

### ఖాళీగా గ్రామ పంచాయతీల ఖాతాలు

### పంచాయతీ నిర్వహణకు ఇబ్బందులు

### అప్పుల ఊబిలో పంచాయతీ కార్యదర్శులు

### కార్యదర్శులపై పని భారం



ఎల్కతుర్తి మే 30 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలంలోని ఈ ఏడాది జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఫిబ్రవరిలో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. వివిధ శాఖలకు చెందిన వారిని స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం నియమించింది. వారిలో కొందరికి గ్రామ పాలనపై ఎలాంటి అవగాహన లేక పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వారికి గ్రామ పాలన, నిధుల విషయంలో స్పష్టత లేకపోవడంతో గ్రామ పాలన పడకేసింది. దీంతో గ్రామ పంచాయతీల ఖాతాలు ఖాళీ అయ్యాయి. కనీసం కరెంట్ బిల్లులు,బోరు మరమ్మతులు, ట్రాక్టర్లకు డీజిల్ కొనలేని పరిస్థితులు షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్నాయి. సర్పంచుల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి గ్రామ పాలన వెళ్లింది. వారికి నిధులు, విధులపైస్పష్టత లేక.. రావడం, పోవడం తప్పా ప్రత్యేకాధి కారులు చేసిందేమీ లేక కార్యదర్శులకే పని భారమౌతోంది. ఆర్థిక పరమైన సమస్య వచ్చిన ప్పుడు స్పెషల్ ఆఫీసర్లు చేతులెత్తేయడంతో అప్పులు చేసి మరీ కనీస అవసరాలు తీర్చేందుకు పంచాయతీ కార్యదర్శులు నానాతంటాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి గ్రామ పాలనను కొనసాగిస్తున్నారు. గ్రామ సిబ్బందికి నెలల కొద్దీ జీతాలు రాకపోవడంతో సొంతంగా డబ్బులు ఇచ్చి ప్రభుత్వం నుంచి వచ్చినప్పుడు తీసుకునే పరిస్థితి నెలకొన్నదని పంచాయతీ కార్యదర్శులు ఆవేదనవ్యక్తం చేస్తు న్నారు. ఆర్థిక భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతోందని, ప్రభుత్వం సమయానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. సమయానికి నిధులు రాక.. 15 వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ ఇచ్చే నిధులు, పన్నుల వసూళ్లు పంచాయతీలకు ముఖ్యమైన ఆర్థిక వనరులు, చాలా కాలంగా ఎస్ఎఫ్సీ (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) నిధులు రావడం లేదు. కేంద్ర కేంద్ర ప్రభుత్వం నేరుగా జనాభాకు అనుగుణంగా పంచాయతీకి ఇచ్చే పంచాయతీ గ్రామ నిధులు ప్రత్యేకపాలన ప్రారంభమైనప్పటి నుంచి రావడం లేదు. పన్ను వసూళ్లు అవుతున్నా ఖర్చులు పెరగడంతో మెయింటెనెన్స్ తప్పా మిగులు ఏమీ ఉండడం లేదు. ఇక మాకేం సంబంధం లేదన్నట్లుగా స్పెషల్ ఆఫీసర్లు కనీసం పంచాయతీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక పని బారం పడుతుంది. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేస్తే ఉత్సాహంగా పని చేసుకుంటా మని కార్యదర్శులు అంటున్నారు.

# జూన్ 3 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 30జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ లో గురువారం రోజున బడి బాట కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు విద్యా సంవత్సరం ప్రారంభం లో జూన్ 3 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాన్ని విజయ వంతం చేయుటకు సంబంధిత శాఖల అధికారులతో దిశ నిర్దేశం చేశారు.రానున్న విద్యా సంవత్సరం లో ఉన్న డ్రాప్ ఔట్స్ లేకుండా ప్రభుత్వ పాఠశాల లో బడి ఇడు పిల్లలని బడిలో చేర్పించుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో పాటు సంబంధిత లైన్ అధికారులు ప్రభుత్వ పాఠశాలల అడ్మిషన్లు పెంచేలా ప్రతిపాదనలు తయారు చేసి బడి బాటను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. బడి బాట నిర్దేశించిన ప్రతిపాదనల ననుసరించి సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు దిశా నిర్దేశం చేసి విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాటలు వేసేలా బడి బాట కార్యక్రమం లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు జిల్లాను విద్యలో ప్రగతి సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళకారులు ఈ బడి బాట కార్యక్రమం లో పాల్గొని చదువుకుంటే కలిగే ప్రయోజనాలను పాటల రూపంలో విద్యార్థులకు అర్థం అయ్యే లా అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీ.ఈ.ఓ నర్మద, డి.డబ్ల్యు.ఓ వరలక్ష్మి, డి.పి.ఓ హరిప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ఎర్రయ్య ,డీఈఓ రామారావు, ఈ.డి.ఎస్.సి కార్పొరేషన్ బాలరాజు, బి.సి సంక్షేమ అధికారి నరసింహస్వామి డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్,కార్మిక శాఖ అధికారి రమేష్, కె.జి.బి.వి అధికారి విజయకుమారి,మెప్మా అధికారులు నళిని, అడిషనల్ డి ఆర్ డి ఓ జయశ్రీ, మునిసిపల్ డీఈ.ఉపేందర్ పాల్గొన్నారు.

# ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో పల్లె సమగ్ర సేవ కేంద్రం(మీసేవ)మహిళ విఎల్ ఈ లతో అవగాహన సదస్సు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జర్నలిస్టు సూర్య న్యూస్ మే 30మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం మీటింగ్ హాల్ లో నిర్వహించిన పల్లె సమగ్ర సేవ కేంద్రం (మీసేవా) విఎల్ ఈ లకు మీ సేవ అప్లికేషన్ లు చేసేటప్పుడు ఎదురయ్యే సాంకేతిక సమస్యలు మరియు ఇతర సర్వీల పైన అవగాహన కల్పించటం జరిగింది. మహబూబాబాద్ జిల్లాలో ముప్పై ఏడు గ్రామాలకు చెందిన మహిళా విఎల్ ఈ లు మీటింగ్ లో పాల్గొన్నారు. మీటింగ్ లో తమ సమస్యలను అధికారులకు వివరించటం జరిగింది.వారి అమూల్యమైన సలహాలను,సందేహాలను స్వీకరించిన జిల్లా సాంకేతిక అధికారులు.ఈ కార్యక్రమానికి ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్(మీసేవా) ప్రశాంత్ మరియు శ్రీనిధి రిజినల్ మేనేజర్ మధు పాల్గొన్నారు.

# పని చెయ్యించుకొని పది నెలలుగా జీతాలు ఇవ్వరా



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 30 1990 సంవత్సరం నుండి పనిచేస్తున్న ఏ ఒక్క నెల జీతం కూడా ఆగలేదు.కానీ ఇప్పటి వరకు పది నెలలుగా జీతం లేదంటున్న ఉద్యోగులు జీతం డబ్బులు అడుగుతే ఇంకా 20 నెలలైన రావంటూ దభాయించి ఉద్యోగం మానుకో అంటున్న అధికారులు........ప్రభుత్వం వెంటనే జీతాలు మంజూరు చేయాలంటూ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగులు........... గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం.ఆ గ్రామంలో ఈ రోజు నుండి త్రాగు నీరు బంద్.మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నేరడ గ్రామ పంచాయితీ సిబ్బందికి గత పది నెలలుగా జీతాలు రావడం లేదని, ఉద్యోగులు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. గ్రామ పంచాయతీ సిబ్బంది మొత్తం పదకొండు మంది ఉద్యోగులు అందులో ఆరు మల్టీ పర్పస్ ఉద్యోగులకు ఒక్కొక్కరి జీతం 9500/- రూపాయలు, ఎం.ఎన్.ఆర్ డైలి లేబర్ కింద ఐదుగురు ఉద్యోగులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలతో చిన్న ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని,గత మూడు రోజుల క్రితం ఎంపీడీవో, ఎంపీవో,కార్యదర్శి,స్పెషల్ ఆఫీసర్,నేరడ గ్రామంలో ఓ నర్సరీని పరిశీలించుటకు వచ్చిన సమయంలో పై ఉన్నతాధికారులను మా జీతాలు ఇప్పించండి అంటూ ఉన్నతాధికారులను వేడుకోగా అసలు మిమ్ములను ఉద్యోగంలో ఎలా ఎవరూ చేర్చుకున్నారో వారినే అడుక్కోండి.లేదంటే ఉద్యోగం మానేయండి అని చెప్పడంతో ఏం చేయాలో అర్థం కాక ఈ రోజు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. వెంటనే జిల్లా కలెక్టరు స్పందించి మాకు జీతాలు ఇప్పించాలని చేతులెత్తి వేడుకుంటున్నారు.



## ప్రభుత్వం పాలన పై దృష్టి పెట్టాలి

### ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

తాటికొండ సీతయ్య మండల పార్టీ అధ్యక్షులు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక పార్టీ కార్యాలయంలో పత్రికల విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం పాలన పై దృష్టి పెట్టకుండా గత ప్రభుత్వాలను విమర్శిస్తూ కాలయాపన చేస్తూ వారిచ్చినహామీలను ప్రజలు అడుగుతారనే భయం తో చిహ్నాలను మారుస్తామని ప్రకటన లు చేస్తూ ప్రజలను మభ్య పెట్టే పని చేస్తుందని ఇకనైనా ఈ విధానాన్ని మానుకొని పాలన పై దృష్టి సారించాలని అన్నారు ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ గోపగాని శ్రీనివాస్ గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఆభరణాలతో వస్తే ఆరుబయటే. గ్రూప్-1 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు టి.యస్.పి.యస్.సి. కీలక సూచనలు



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 30 మే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లోని 563 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి సంబంధించి జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.యస్.పి.యస్.సి) ఏర్పాటు చేస్తోంది.ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూన్ 1వ తేదీ నుండి హాల్ టికెట్లు జారీ చేయనుంది.అభ్యర్థులు కమిషన్ వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకోవాల్సి ఉంటుంది.జూన్ 9వ తేదీ ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు పరీక్ష నిర్వహించనుంది.పరీక్ష సమయానికి గంటన్నర ముందే అభ్యర్థుల్ని హాల్లోకి అనుమతిస్తారు.ముఖ్యంగా మహిళలు ఆభరణాలు (నగలు- చైన్స్) వాచ్ ధరించవద్దని కీలక సూచనలు చేశారు.చేతి వేళ్లకు గల ఉంగరాలను ధరించకుండా ఉండాలి.చెప్పులు మాత్రమే ధరించాలి. బూట్లు వేసుకొని రాకూడదు.సెల్ ఫోన్, క్యాలిక్యులేటర్, వాచ్, పెన్ డ్రైవ్, బ్లూ టూత్, లాగ్ బుక్స్, ట్యాబ్లెట్స్, హ్యాండ్ బ్యాగ్, రైటింగ్ ప్యాడ్స్, ఎలక్ట్రానిక్ గ్యారెట్లు ముఖ్య కేంద్రంలోకి అనుమతించబడమని స్పష్టం చేసింది. బయోమెట్రిక్ వివరాలు ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు మూల్యాంకం చేయమని కమిషన్



స్పష్టం చేసింది.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు చివరి మూమెంట్లో ఇబ్బందులు పడకుండా ఒక రోజు ముందే పరీక్షా కేంద్రానికి వెళ్లి సరిచూసుకోవాలని సూచించింది.అభ్యర్థులు తమ వ్యక్తిగత వివరాలు ముద్రించిన ఓఎంఆర్ షీట్ ను పరిశీలన చేసుకొని ఓఎంఆర్ షీట్ లో పొందుపరిచిన నిబంధనలు కచ్చితంగా పాటించేలా అభ్యర్థులు సహకరించాలని టి.యస్.పి.యస్.సి. ఒక ప్రకటనలో పేర్కొంది.

## విధి నిర్వహణలో 108 అంబులెన్స్ డ్రైవర్ కు తీవ్ర గాయాలు

### మెరుగైన సేవలు అందించాలని

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన దళితరత్న బుర్రివెంకన్న



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:30విధి నిర్వహణలో భాగంగా ప్రయాణిస్తున్న 108 అంబులెన్స్ డ్రైవర్ కోమండ్ల.శేఖర్ ను ఆ జాగ్రత్తగా వచ్చి లారీ తో టక్కరిచ్చి ప్రమాదం కి గురిచేసినందున ప్రభుత్వం ఇతనికి అన్ని విధాల ఆదుకోవాలి, మెరుగైన వైద్యాన్ని అందించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన దళితరత్న బుర్రి వెంకన్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర శాఖ. నల్గొండ జిల్లా వాసుడైనటువంటి కోమండ్ల శేఖర్ వీధి నిర్వహణలో భాగంగా 108 అంబులెన్స్ తీసుకొని నీలింనగర్ కోదాడ జడ్చర్ల రహదారి వెంట పోతుండగా అతివేగంగా జాగ్రత్తగా లారీ నడుపుతూ లారీ డ్రైవర్ మంగళవారం అర్ధరాత్రి అంబులెన్స్ కు టక్కరియ్యడం జరిగింది ఘటనలో అంబులెన్స్ లారి ఢీకొన్న సంఘటనలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైన అంబులెన్స్ డ్రైవర్ శేఖర్ కు తీవ్ర గాయాలై, కొంత భాగం మంటలతో ఖాళీ గాయాలతో స్థానికుల సహాయముతో బయటపడి హాస్పటల్లో చికిత్స పొందుతున్నటువంటి శేఖర్ కి ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్యాన్ని అందించాలని. వారి కుటుంబాన్ని ఆర్థికపరంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి. దళిత రత్న బుర్రి వెంకన్న స్పందిస్తూ మాట్లాడుతూ ఆపదలో 24 గంటలు.ప్రజా ప్రాణాలను కాపాడేటువంటి 108 వాహనాలు వారి సేవలు మరువలేనివని అలాంటివారికి ఇలాంటి ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వం అండగా ఉండాలని వారిని అన్ని విధాల ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు

## దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్

### రెండు మండలాల జడ్పిటిసి, ఎంపీపీ. పదవులు దళితులకు కేటాయించాలి

### ముదిగొండ ఎల్లేష్ మాదిగ ఎమ్ ఆర్ పి ఎస్ , టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:30 దేవరకొండ నియోజకవర్గం లో వివిధ మండలాలలో దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ%శీ% నిర్వహించే కార్యక్రమాలలో దళిత ప్రజా ప్రతినిధులు వేదికలపై లేకపోవడం వలన చాలా అవమానం జరిగిందని అని ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు , గతంలో రాజకీయ పదవుల పంపకాలలో దళితులపై కుట్ర జరిగింది అని అన్నారు, దేవరకొండ నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉండగా గత ఎన్నికలలో ఒక్క ఎంపీపీ ఒక జడ్పిటిసి కూడా దళితులకు ఇవ్వలేదు అని అన్నారు, నియోజకవర్గంలో జనాభా నిష్పత్తి దమషా ప్రకారంగా దళితులకు రావలసిన రాజకీయ పదవులు ఇచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు, దేవరకొండ మార్కెట్ కమిటీ ఏర్పడిన సంవత్సరం నుండి ఇప్పటివరకు ఒక్క దళిత బిడ్డ కుడా మార్కెట్ కమిటీ చైర్మన్ కాలేదు కాబట్టి మార్కెట్ కమిటీ దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు, త్వరలోనే ఆర్డీవో జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గారికి దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రలు ఇస్తామని తెలిపారు.




## రక్త దానం అంటే ప్రాణ దానం

జనసముద్రం న్యూస్, డాబాగార్డెన్స్,విశాఖపట్నం, మే 30,అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి ఉత్సవాలలో భాగంగా ఆ వీరును స్మరించుకుంటూ రక్తదానం చేస్తున్న రక్షణ రంగ కార్మికులకు అభినందనలు తెలియజేశారు లైన్ ప్రొఫెసర్ ఎన్ వి ఎన్ దుర్గా ప్రసాద్ రావు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ దుర్గ ప్రసాద్ గారు పై మాటలు అన్నారు. రక్తదానం చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలు దాని ఆవశ్యకతను ఈ సందర్భంగా వివరించారు. భారతదేశంలో వామపక్ష భావజాలం బాగా ఉన్న పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాల లో మాత్రమే అవసరమైన అంత రక్తం, దాతల నుండి దొరుకుతుందని, మిగతా దేశం అంతా సరైన సమయంలో రక్తం లేకపోవడం వల్ల రోగులకు ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. లైన్స్ ఇంటర్నేషనల్ లాగానే సిఐటియు నాయకులు సేవా తత్పరం సేవా కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. రక్తదానం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సిఐటియు ఆవిర్భావం కార్మిక వర్గ విశాల ఐక్యత తీసుకురావడం తో ఐక్య ఉద్యమాలు నిర్మించాలని, కార్మిక వర్గంలో సేవాగుణం తీసుకుని వచ్చే విశాల ప్రజానీకానికి సేవ చేయాలని నిర్ణయించింది. అటువంటి బహత్తర సంస్థ ఆవిర్భావం సందర్భంగా రక్తదానం చేస్తున్న రక్షణ రంగ కార్మికులకు అభినందనలు తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు ఆశయాలను ప్రక్కన పెట్టి నేటి పాలకులు సామ్రాజ్యవాదులకు బహులజాతి కార్పొరేట్ శక్తులకు సేవ చేస్తున్నారు. ఈ విధానాలు తృప్తి కొట్టడం ద్వారానే అల్లూరి సీతారామరాజు ఆశయాలు నెరవేరుతాయి అని డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ రెడ్డి వెంకటరావు గారు తమ అధ్యక్ష ఉపన్యాసంలో చెప్పారు. విశాఖ రక్షణ రంగంలో డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ భాగస్వామి పక్షాలు సంవత్సరంలో మూడు సార్లు రక్తదాన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వై ఆంజనీ రాజేష్ వందన సమర్పణ చేయగా, నాగేశ్వరరావు, భాను, శేఖర్, మోహన్, కాశీం, స్వామి, జగదీష్, నాగార్జున, రాజారావు, శ్రీనివాసరావు, అనిల్ రెడ్డి, ఆధ్వర్యం వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 50 మంది దాతలు రక్తదానం చేశారు.



## ప్రేమ పేరుతో హత్య ఏలూరు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 30

సత్రంపాడు సాయిబాబా గుడివద్ద ఏలూరు లోని ఒక్క ప్రయివేట్ స్కూల్ లో పనిచేస్తున్న రత్నగ్రెసి అనే యువతిని ముసునూరు గ్రామానికి చెందిన ఏసురత్నం అనే యువకుడు కత్తితో నరికి చంపాడు.వివరాల ప్రకారం గత కొంతకాలంగా ఏసురత్నం అనే యువకుడు రత్నగ్రెసి వెనక ప్రేమిస్తున్నానంటూ,పెళ్లి చేసుకోవాలి అని వత్తిడి తీసుకు వచ్చేవాడు,అదే క్రమంలో యువతి ఇంటికి వెళ్లి కుటుంభ సభ్యులకు కూడా మీ అమ్మాయిని పెళ్లి చేసుకొంటాను అనగా వారు నిరాకరించారు.అంతే కాకుండా గతనెలలో రత్నగ్రెసి కి నిశ్చితార్థం కూడా జరిగింది. ప్రేమించిన మనిషి దక్కదు అనే అక్కసుతో ఏసురత్నం రత్నగ్రెసి ని మాట్లాడాలి రమ్మని పిలువగా వెంట వెళ్ళింది.ఇదే అదనుగా భావించిన ఏసురత్నం తన వెంట తెచ్చుకున్న కత్తితో యువతిపై దాడి చేసి విచక్షణ రహితంగా నరకటంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది.వెంటనే ఏసురత్నం ఆదే కత్తితో గొంతు కోసుకుని ఆత్మహత్యయత్నం చేసాడు.స్థానికుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న ఏలూరు 3వ పట్టణ పోలీసులు యువతి మృతదేహాన్ని ప్రభత్వ ఆసుపత్రిలో ని మార్చురీకి తరలించి గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఏసురత్నం ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మరిన్ని వివరాలు తేలియాల్సి ఉంది

## పెదవేగి మండలంలో సుడిగాలి పర్యటించిన మరియు అధికారులకు తగులు చూసిన ఎస్పీ



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 30ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వార్ పెదవేగి మండలం లో సుడిగాలి పర్యటన చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఏర్పడకుండా ఉండేలాగా ఏర్పాటు చేసిన పికెట్ లను తనిఖీలు నిర్వహించినారు. కొప్పుల వారి గూడెం పికెట్ వద్ద ఉద్యోగ నిర్వహణ చేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ పోలీసు అధికారులు గ్రామంలో కొత్త వ్యక్తులు ఎవరు సంచారం జరగకుండా చూడాలని ఏదైనా సమస్య ఏర్పడిన వెంటనే పై అధికారులకు తెలియ చేయాలని ఉద్యోగ నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా జాగ్రత్తతో జూన్ 4వ తారీఖున నిర్వహించే కౌంటింగ్ నేపథ్యంలో ప్రతి ఒక్కరు ప్రజాహితముగా ప్రజా సంక్షేమ కొరకు ఉద్యోగ నిర్వహణ చేయాలని సిబ్బందికి దశ దిశ నిర్దేశించి తగిన సూచనలు సలహాలు ఇచ్చిన జిల్లా ఎస్పీ



## నిషిద్ధ గుట్కాలు పట్టివేత సుమారు రూ,2000 విలువ

తుంగతుర్తి ప్రతినిధి మే 30 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పలు కిరాణా షాపులలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా మూడు షాపులు కలిపి సుమారు 2000 రూపాయల విలువగల గుట్కా అంబర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో.... స్థానిక ఎస్సై ఏడుకొండలు సిబ్బంది దీపక్ రెడ్డి పాల్గొన్నారు



## చంద్రబాబు నాయుడిని కలిసిన నోముల మాణిక్యాలరావు

జనసముద్రంన్యూస్,మే30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,వెల్దుర్తి మండలం.విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బాధితుడు మరియు వెల్దుర్తి మండలం కండ్లకుంట గ్రామానికి చెందిన నోముల మాణిక్యాలరావు కలిశారు. పిన్నెల్లి సోదరుల అరాచకాన్ని బయటపెట్టిన తనకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణభయంతో ప్రస్తుతం హైదరాబాద్ లో తలదాచుకున్నానని, సాక్షాత్తు డీజీపీకి కూడా మొరపెట్టుకున్నానని చంద్రబాబు కి వివరించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అన్ని విధాలా ఉంటుందని భరోసా ఇచ్చిన చంద్రబాబు మాణిక్యాలరావు పోరాటాన్ని అభినందించారు.

# పెదవేగి.పోలీస్ స్టేషన్ నందు ఇటువంటి ప్రజలకు ఇబ్బంది కరమైన సమస్యలు తలెత్తుకుండా ఉండాలని అధికారులకు ఎస్పీ మేరీ ప్రశాంతి వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 30ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు ఈరోజు అనగా 30.05.2024 వ తేది నాడు పెదవేగి సర్కిల్ అఫీస్ లో నూజివీడు డిఎస్పి లక్ష్మయ్య పెదవేగి సిఐ కె శ్రీనివాసు కుమార్ పెదవేగి సర్కిల్ ఎస్సైలు దెందులూరు స్వామి మరియు పెదవేగి ఎస్ఐ రాజంద్ర ప్రసాద్ లతో లా అండ్ ఆర్డర్ శాంతిభద్రతల విషయాలపై సమావేశమును నిర్వహించినారుఈ సమావేశంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జూన్ 4వ తారీఖున నిర్వహించే కౌంటింగ్ సందర్భంగా పెదవేగి సర్కిల్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి గ్రామములో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,గ్రామాలలో శాంతి భద్రతలకు వేగాతం కలిగించే రౌడీషీటర్లు ట్రబుల్ మాంగర్ లోపై ప్రత్యేకమైనటువంటి మెగా ఉంచి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బైండోవర్లను చేయాలని, పోలీస్ అధికారులు ప్రతి గ్రామంలో ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ గురించి ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనికౌంటింగ్ సందర్భంగా ఏలూరు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్న విషయాన్ని ప్రజలకు మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాల నిర్వహించాలని,కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా పోలీస్ కేసులలో ఇరుక్కుంటే కలిగే అనర్థాలను గురించి ప్రత్యేకంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, కౌంటింగ్ అనంతరం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



ముందస్తు సమాచారాన్ని సేకరించి సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని,అధికారులు విధి నిర్వహణలో అలసత్వం పనికిరాదని ఏ చిన్న తప్పు జరిగినా ప్రజాశాంతికి భంగం కలుగుతుందని ప్రతి ఒక్కరు గమనించి ఉద్యోగ నిర్వహణ చేయాలని, ఉద్యోగ నిర్వహణలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే వారిపై శాఖాపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసిన జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ గతో పాటుగా ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వేసవికాలం అధిక ఉష్ణోగ్రత దృష్ట్యా పెన్షన్ దారులకు ఇబ్బందులు ఎదురవకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి - పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేష్.



జనసముద్రంన్యూస్,మే30, పల్నాడు జిల్లా, నర్సరావుపేట .పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశముల ప్రకారం పల్నాడు జిల్లాలో 2024 జూన్ 1వ తేదీన చెల్లించవలసిన పెన్షన్లు మొత్తం 2,80,568 మందికి రూ :83.79కోట్లు కాగా డైరెక్ట్ బెనిఫిషియర్ ట్రాన్స్ఫర్ ద్వారా 2,05,607మంది పెన్షన్ దారులకు రూ.61.68కోట్లు, అలాగే ఇంటివద్దకే పెన్షన్ ద్వారా 74,899 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.22.08కోట్ల పంపిణీ చేయటం జరుగుతుంది. అలాగే డిబిటి ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయటం జరుగుతుంది. కావున పెన్షన్ లబ్ధిదారులు సచివాలయం వద్దకు రావాల్సిన అవసరంలేదు. ఎండలు తీవ్రంగా ఉన్నందున బ్యాంకుల వద్దకు ఒకేసారి అందరూ వెళ్లి బారులు తీరి నిల్చొని వడగాల్పులకు గురికావద్దు, ఉదయం లేదా సాయంత్రం సమయం లో వెళ్లి తీసుకోవలెనని ప్రాజెక్ట్ డైరెక్టర్ గ్రామీణాభివృద్ధి సంస్థ వారు తెలియచేసారు. ఇంటివద్దకే పెన్షన్ జారీ చేయవలసిన పెన్షన్ సొమ్మును ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం 2గంటల లోపు విత్ డ్రా చేయవలెను, అలాగే జూన్ 1వ తేదీ నుండి జూన్ 5వ తేది సాయంత్రం లోపు పెన్షన్లు పూర్తి చేయవసినదిగా మరియు బ్యాంకులవద్ద బారులు తీరి పెన్షన్ కోసం వేచిఉండు లబ్ధిదారులకు కనీస సౌకర్యాలైన టెంట్, మంచినీళ్లు ఏర్పాటు చేయవలసినదిగా ఎంపిడిఓ /మున్సిపల్ కమీషనర్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## జూన్ 3 బడిబాట కార్యక్రమం:కలెక్టర్ హనుమంతు

యాదాద్రి భువనగిరి జిల్లా మే 30 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో బడిబాట కార్యక్రమం పై నిర్వహించిన వివిధ శాఖల సమన్వయ కమిటీకి కలెక్టర్ హనుమంతు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను కోరారు.వచ్చే జూన్ 3 నుండి 19 వరకు జరిగే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా ప్రభుత్వ బడుల్లో చేపట్టిన మారమ్మత్తు పనులు పాఠశాలల పునః ప్రారంభంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు

జనసముద్రం చిన్నంబావి న్యూస్ /మే 30-: గురువారం చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు, చిన్న మారురు, వెల్టూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్ని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని తెలిపారు. తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కొప్పునూర్ గ్రామంలో రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఎరువులు, విత్తనాల విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కొప్పునూరు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. గుడ్లు, పాలు తదితర సామాగ్రి నిల్వలను పరిశీలించారు.పంచాయతి రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, చిన్నంబావి తహసీల్దార్ ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.




## క్రెడిట్ కార్డులపై కొత్త రూల్స్ వచ్చాయ్.. ఇక వాటిపై బాదుడే బాదుడు

ఇటీవల చాలా బ్యాంకులు తమ క్రెడిట్ కార్డులపై నిబంధనలు మార్చాయి. కొన్ని అంశాలను అప్ గ్రేడ్ చేశాయి. నిర్దిష్ట లావాదేవీలకు సంబంధించిన వడ్డీ రేట్లు, ఆలస్య రుసుముల విషయంలో కొన్ని కొత్త నిబంధనలు తీసుకొచ్చాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎస్ బ్యాంక్, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంకు, హెచ్డీఎఫ్సీ బ్యాంకులకు సంబంధించిన క్రెడిట్ కార్డు వినియోగదారులు తప్పనిసరిగా ఈ నిబంధనలు గురించి తెలుసుకోవాలి.టీవల కాలంలో క్రెడిట్ కార్డు వాడుతున్న వారి సంఖ్య బాగా పెరిగింది. ప్రతి ఒక్కరూ ఏదో సంస్థకు చెందిన క్రెడిట్ కార్డు ఉండేలా చూసుకుంటున్నారు.



## నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనారాయణ

### రైతులు, ఆమోదించిన సెంటర్లలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి

జన సముద్రం న్యూస్ మే 30 మహబూబాద్ జిల్లా, బయ్యారం మండల పరిధిలోని గౌరవరం గ్రామపంచాయతీలో వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో విత్తన కొనుగోలులో జాగ్రత్తలు ఎలా పాటించాలని అంశంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ అధికారి ఏడిఏలక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రైతులు ఎవరైనా విత్తనాలు కొనుగోలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి కొనుగోలు చేయాలని, కేవలం వ్యవసాయ శాఖ గుర్తించిన అదికృత డీలర్,మరియూ గుర్తింపు పొందిన సంస్థల దగ్గర తప్ప మరి,ఏ చోట కొనుగోలు చేసి, మోసపోవద్దని తెలియజేశారు. అదేవిధంగా మార్కెట్లో బిజీ త్రీ పేరుతో చలమణి అవుతూ రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఇలాంటి మోసపూరిత విత్తనాలు, కొనుగోలు చేయకూడదని సూచించారు. అనంతరం వ్యవసాయ శాఖ బయ్యారం మండల అధికారి రాంజీ నాయక్ మాట్లాడుతూ, ప్రస్తుత పంటలలో ఆయిల్ ఫామింగ్ మరియు వాటి ప్రోత్సహకాల గురించి వివరిస్తూ, వాటిపై రైతులు దృష్టి సారించి వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు అధిక ఆదాయం వస్తుందని సూచించారు.ఆ దిశగా రైతులందరూ కృషి చేయాలని వారు కోరారు. అలాగే నకిలేని విత్తనాలు గురించి రైతులకు, ప్రజలకు,తెలియజేయాలని వ్యవసాయ శాఖ అధికారులు చర్లపల్లి,గౌరారం,వినోబ నగరంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,ఏవో రాంజీ నాయక్, ఏఈఓ పూజిత, జి సురేష్,పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు..

## కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి ఇద్దరు యువకుల ప్రాణాలు బలి



జన సముద్రం న్యూస్ బీర్కూర్ బీర్కూర్ మండల కేంద్రంలో మంజీరా నది ఇద్దరు యువకుల ప్రాణాలను బలిగొన్నది దీనికి కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమని బీర్కూర్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు బుధవారం కటిక పండరి 32 షేక్ ఆజం12 సంవత్సరాలు గల యువకులు బీర్కూర్ నదిలో స్నానానికి వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్నారు గతంలో కూడా ఈ నదిలో సెట్లూర్ గ్రామానికి చెందిన ఒక తల్లి ఇద్దరు పిల్లలు మరణించారు అప్పటినుండి ఆ ఇసుక క్వారీలను అనుమతి లేకుండా 16 ఫీట్ల లోతు తవ్వి వాటిని పూడ్చకపోవడం వల్ల ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తవ్వి తరలిస్తున్నారని బీర్కూరు గ్రామస్తులు వాపోతున్నారు బాన్సువాడ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఈ ఇసుక మాఫియా అని ఆపివేయాలని కోరారు అయినా ఫలితం లేకుండా పోయింది వాళ్ల ఇష్టానుసారంగా ఇసుకను తరలిస్తున్నారు పేర్కొన్నారు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే నిండు ప్రాణాలు బలి అయ్యాయని పేర్కొన్నాడు పండరి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని సీఐ సత్యనారాయణ తెలిపారు



## గుండె నొప్పితో ఉపాధి హామీ కూలి చంద్రయ్య మృతి బంగ్రంపల్లి గ్రామాంలో ఈ ఘటన చోటుచేసుకుంది ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్యలో మృతి

గ్రామపంచాయతీ ట్రాక్టర్లో చంద్రయ్య మృతదేహం ఇంటికి తరలింపు..చౌడాపూర్ మండల ప్రతినిధి మే 30/జనసముద్రం న్యూస్ :హఠాత్తుగా గుండె నొప్పి వచ్చి.. ఉపాధి పనికి వెళ్లి వస్తున్నా కూలీ మృతి చెందాడు.ఈ ఘటన చౌడాపూర్ మండల పరిధిలోనీ బంగ్రంపల్లి గ్రామాంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి..బంగ్రంపల్లి గ్రామపంచాయతీకి చెందిన బి.చంద్రయ్య తండ్రి భీమయ్య వయస్సు 58 సంవత్సరాలు బంగ్రంపల్లి,అగ్రహారం గ్రామాల చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు వెళ్లాడు.ఎప్పటిలాగే కూలీలతో కలిసి మట్టి తీసి ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్యలో ఒక్కసారిగా గుండె నొప్పి రావడంతో,అక్కడే కుప్పకూలీ మృతి చెందాడు.చంద్రయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఉపాధి హామీ పని దగ్గరలో ఉన్నా స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక ఇట్టి మరణ వార్త తెలుసుకొని గ్రామపంచాయతీ ట్రాక్టర్లో చంద్రయ్య మృతదేహాన్ని ఇంటికి చేర్చడం జరిగింది.



## ఏపీ హైకోర్టులో ఎమ్మెల్యే పిన్నెల్లి మరో పిటిషన్

కాకతీయన్యూస్,మే30, పల్నాడు జిల్లా, మాచర్ల, అమరావతి.ఎన్నికల సందర్భంగా తన పై నమోదైన కేసుల్లో విచారణ అధికారులను మార్చాలంటూ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాఖలు చేశారు. ఐజీ సహా కొందరు పోలీస్ అధికారులు తమను టార్గెట్ చేసి ఏకపక్షంగా వ్యవహరించారని పిటిషన్ లో పేర్కొన్నారు.




## విద్యార్థుల రాజకీయ పార్టీ దేవరకొండ ఇన్చార్జ్ తో పాటు నల్గొండ జిల్లా అధ్యక్షులుగా కేతావత్ బాబురామ్ నాయక్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:30 విద్యార్థుల రాజకీయ పార్టీ దేవరకొండ ఇన్చార్జ్ తో పాటు నల్గొండ జిల్లా అధ్యక్షులుగా మారుమూల ప్రాంతవాసి నేరేడుగుమ్మ మండలము గుర్రపు తండా వాసి కేతవాత్ బాబురామ్ నాయక్ నియమించిన విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు యెచ్చు సునీల్ కు ధన్యవాదములు ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఉన్న ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ నిరంతరం పోరాటాలు చేస్తానని మరియూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతానని చెప్పడం జరిగింది. నాకు దేవరకొండ ఇన్చార్జ్ తో పాటు నల్గొండ జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర కమిటీకి, వ్యవస్థ అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న అని అన్నారు



## భువనగిరిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

యాదాద్రి భువనగిరి జిల్లా మే.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని ఖిల్లా నగర్ ఆంజనేయ స్వామి గుడి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది.స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు.మృతుడి వయస్సు సుమారు 47 సంవత్సరాలు ఉంటుందని పేర్కొన్నారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణ అందే శ్రీ పాటకు ఆంధ్ర సంగీత దర్శకుడు యం యం కీరవాణి ఎందుకు?

## నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు).



జన సముద్రం న్యూస్ రిపోర్టర్ పల్లె సతీష్ మే30 జమ్మికుంటనూతన ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అందెశ్రీ రాసినటువంటి 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం కోటి గొంతికలు ఒక్కరైన చేతనం' తరతరాల చరితగల తల్లిని రా జనం, అనే పాటను రాష్ట్రీయ గేయంగా ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తూ రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కళకారులు, నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న ఉన్నందున ఆ రోజు ప్రభుత్వ అధికారికంగా ప్రారంభించినచడానికి అందే శ్రీ రాసిన పాటకు ఆంధ్రప్రదేశ్ చెందిన ఆస్కార్ అవార్డు గ్రహీత సంగీత దర్శకుడు ఎమ్ ఎమ్ కిర వాణి సంగీతం అందించడం భావ్యం కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలో అందే శ్రీ రాసిన పాటను నాలుగు కోట్ల ప్రజలు పాడుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమానికి ఎన్నో పాటలకు పురుడు పోసినటువంటి గొప్ప గొప్ప సంగీత దర్శకులు ఉండగా వారికి అవకాశం ఇవ్వకుండా ఎం ఎం కీరవానికి అవకాశం ఇవ్వడాన్ని తప్పుపట్టారు..ఇటీవల ఆ పాటకు యం యం కీరవాణి సంగీతం అందిస్తున్నారు తెలిసి ఆ పాట గేయ రచయత అందే శ్రీ కి ప్రేమ్ రాజ్ ఫోన్ మాట్లాడగా అందే శ్రీ ఆయన మాటల్లో అహంకారం తెలంగాణ రాష్ట్రంలో ఎం ఎం కీరవాణి మించిన సంగీత దర్శకుడు ఉన్నాడని ఆవేశ అహంపురిత పూరిత వాక్యాలు చేస్తూ తెలంగాణ రాష్ట్రం లో ఉన్న సంగీత దర్శకులను అవమానించేలా వివాదాస్పద వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షేమాపన చెప్పాలనీ డిమాండ్ చేశారుతెలంగాణ రాష్ట్రంలో సినీ రంగంలో అనేక పాటులకు సంగీతాన్ని అందించిన సురేష్ బొబ్బిలా, బీన్స్, వందేమాతరం శ్రీనివాస్, మిట్టపల్లి సురేందర్ లాంటి ఎందరో గొప్ప గొప్ప సంగీత దర్శకులు ఉండగా ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన యం యం కీర వాణి సంగీతం అందించడం భావ్యం కాదని, తెలంగాణ రాష్ట్రం అనేది ఆత్మగౌరవ నినాదాలు నిదర్శనని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రములో ఉన్న కవి గాయని గాయకులు మేధావులు సంగీత దర్శకులు ఐక్యంగా పోరాడి ఆ పాటకు స్థానికులు సంగీతాన్ని అందిస్తూ, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతు వారికి అవకాశం ఇవ్వాలని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేటు విద్యాసంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

**అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి**

**ప్రైవేటు విద్యాసంస్థలను తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలాచుడాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు**



జన సముద్రం న్యూస్ రిపోర్టర్ పల్లె సతీష్:జమ్మికుంట మే30: తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్య వ్యాపారం చేస్తూ ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని, సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రైవేట్విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ అరికట్టే విధంగా చర్యలు తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ఎన్నికల హామీలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు అన్నారు. ఆయన మాట్లాడుతూ.. జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలను ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తించి సీజ్ చేయాలని అలాగే ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి (ఏఐఎస్ఎఫ్) పక్షాన డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడి అరికట్టే విధంగా ఫ్రీజర్ నియంతను చట్టాన్ని కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగా బలోపేతానికి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు సంక్షేమ హాస్టళ్లు, యూనివర్సిటీలలో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు పెరిగేల కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యార్థులకు,యువకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విద్యార్థులకు ఇస్తామన్న ఎలక్ట్రిక్ స్కూటిలు, ల్యాప్ టాప్స్, మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని విద్యార్థులకు ప్రభుత్వ విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావాలని, ఫీజుల పేరిట ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని , ప్రభుత్వం విద్యాశాఖ ఫీజులు నియంత్రణకి కఠిన చట్టాలు అమలు చేసి నిబంధనలు పాటించని విద్యాసంస్థలను సీజ్ చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయాలు ముట్టడిస్తామని లద్దునూరి విష్ణు డిమాండ్ చేశారు.



## నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి కలిసిన బిఆర్ఎస్ నాయకులు

వెల్దండ,మే,31(జనసముద్రం న్యూస్)

ఈరోజు ఉదయం హైదరాబాద్ వారి నివాసంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని మర్యాదపూర్ కలిసిన వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని శాలువాతోఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్,సీనియర్ నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ నిరంజన్, మాజీ సర్పంచ్ తిరుమల రావు, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, నర్సింహ్మా ముదిరాజ్,టీ జంగయ్య, పూలే అశోక్, జోగు రవి, జంగిలి ప్రసాద్,శ్రీను పాల్గొన్నారు

## మంత్రి పొన్నం ప్రభాకర్ అమెరికాలో కలిసిన మండల వాసి



జన సముద్రం న్యూస్ కోహెడ, మే 30:( కోహెడ ప్రసాదరావు)అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను అక్కడే నివాసం ఉంటున్న మండలంలో తీగలకుంటపల్లి వాస్తవ్యులు బస్వరాజ్ అమర్ గురువారం కలిసి అభినందనలు తెలిపారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్ కుమారుడు అమర్ అమెరికాలోని న్యూ జెర్సీలో ఉద్యోగరీత్యా ఉన్నారు. రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ న్యూ జెర్సీ వెళ్ళాడం తో ఆయన కలిసి అభినందనలు తెలియజేశారు. హుస్నాబాద్ ప్రాంతం అభివృద్ధికి పొన్నం ప్రభాకర్ తో సాధ్యం అని ఇక్కడ నివసిస్తున్న తెలంగాణ వాసులు విశ్వసిస్తున్నారని అమర్ అన్నారు. దాని కోసం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అమెరికా పర్యటనకి రావడం చాలా ఆనందంగా ఉందని మంత్రిని కలిసిన క్షణం మరువలేనిది ఆయన మన అనుభవాలను తెలిపారు.




## ఈరోజు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం

జన సముద్రం న్యూస్ ఖానాపూర్: మే 30ఈరోజు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి జోగు రామన్న మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ ఇన్చార్జి జాన్సన్ నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రైతులు పడుతున్న కష్టాలకు తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రైతులకు సకాలంలో విత్తనాలు అందించే దశగా ఏర్పాట్లు చేయాలని వారు కోరారు లేనియెడల రాబోయే రోజుల్లో రైతులతో కలిసి ప్రభుత్వాన్ని వ్యతిరేకించే దశగా ఉద్యమిస్తామని వారు డిమాండ్ చేశారు

## తెలంగాణ రాష్ట్రంలో సింహ స్వప్నంగా భావించిన అమరవీరులు సాక్షిగా తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని తెలంగాణ చిహ్నంలో పెట్టడాన్ని ఎంతోమంది తెలంగాణ ప్రజలు గర్విస్తున్నారు

**మలిదశ ఉద్యమకారుడు అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘణపురపు అంజయ్య**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 30 తెలంగాణ రాష్ట్ర చిహ్నానికి రాష్ట్ర గేయానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర చిహ్నం ఇదేనా.. అందరి నోటా వినే మాట ఇదే...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రాగానే అనేక మార్పులు చేర్పులు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు దుసుక పోతుంది..ప్రజలందరి మన్నలు పొందుతు ప్రజలందరి ఆదరణ పొందుతూ సంక్షేమ పథకాలలో కావచ్చు పరిపాలన విభాగంలో కావచ్చు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల ప్రజల్ని అన్ని విధాల ప్రజలను సంతృప్తి పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ది బెస్ట్ అని చెప్పడం ఎటువంటి సందేహం లేదు..తెలంగాణ రాష్ట్రంలో సింహ స్వప్నంగా భావించిన అమరవీరులు సాక్షిగా తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని తెలంగాణ చిహ్నంలో పెట్టడాన్ని ఎంతోమంది తెలంగాణ ప్రజలు గర్విస్తున్నారుఇదే కదా మనం కోరుకునేది ఇదే కదా మన అమరుల త్యాగాల సాక్షిగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అంటే...జయహెూ రేవంతన్న సాటిలేరు నీ కొవ్వరు జేజేలు పలుకుతుంది ఈ తెలంగాణ ప్రజానీక మహబూబాబాద్ మలిదశ ఉద్యమకారుడు అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య





## విలాసాగర్ గ్రామపంచాయతీ ని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

జన సముద్రం న్యూస్ జమ్మికుంట మే 30:రిపోర్టర్ సతీష్ పల్లె జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయం తో పాటు గ్రామపంచాయతీ చేసిన అభివృద్ధి పనులను జిల్లా పంచాయతీ అధికారి ఏ రవీందర్ గురువారం సందర్శించారు. గురువారం స్థానిక ఎంపీవో సతీష్ కుమార్ విలాసాగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మనోహర్ రెడ్డి తో కలిసి గ్రామంలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనం,కంపోస్టు షెడ్,వైకుంఠ ధామం,నర్సరీ, క్రీడా ప్రాంగణాల ను జిల్లా పంచాయతీ అధికారి తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పనులను పంచాయతీ అధికారి పరిశీలించి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసినట్టు ఎంపీవో సతీష్ కుమార్ తెలిపారు.



## చిరంజీవి గారి అభిమాని కుటుంబాన్ని ఆదుకున్న BSSF చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ గారు

జన సముద్రం న్యూస్ రిపోర్టర్ పల్లె సతీష్..కమలాపూర్ మే 30:ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కమలాపూర్ మండలం కు చెందిన చిరంజీవి గారి అభిమాని కిరణ్ కుమార్ గత సంవత్సరం 2023 లో అనారోగ్యంతో బాధపడుతూ పరమపదించారు. అతనికి ఇద్దరు కూతుళ్లు పేద కుటుంబం అయినా కిరణ్ కుమార్ కూతుళ్లను పదవ తరగతి వరకు విద్యాభ్యాసముకై ,మెగాస్టార్ చిరంజీవి గారి స్ఫూర్తితో. వారికి అయ్యే ఖర్చులకు అండగా ఉంటానని %దీూాఖీ% చైర్మన్బసవరాజ్ శ్రీనివాస్ గారు ముందుకు వచ్చి 2023 లో వారికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా వారి ఖర్చుల నిమిత్తం 20000 రూపాయలు చెక్ ద్వారా వారి కుటుంబం కు నేడు రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బసవరాజు శ్రీనన్న కు వారి కుటుంబ సభ్యులు తరుపున తెలంగాణ చిరంజీవి యువత పక్షాన కృతజ్ఞతలు..ఈ కార్యక్రమంలో జిల్లా చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి పర్ల పెల్లి రమేష్,గట్టు నారాయణ గౌడ్,బండవరపు సుమన్ ,కోట సిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## జన్నారంలో 54వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జన సముద్రం న్యూస్ ఖానాపూర్ మే 30

సిఐటియు 54వ ఆవిర్భవ దినోత్సవాన్ని మంచిర్యాల జిల్లా జన్నారం మండలకేంద్రంలో సిఐటియు నాయకులు హమాలీ సంఘాల నాయకులు గురువారం మధ్యాహ్నం జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భముగా సిఐటియు మండల అధ్యక్షులు కే బుచ్చన్న మాట్లాడుతూ... కార్మికుల సమస్యల పరిష్కారం కోసం1970 మే 30 న సిఐటియు ఆవిర్భాచ్చింది అన్నారు కార్మికులంతా ఈ సంఘంలో చేరాలని కోరారు కార్మికులప్రతి సమస్యలపై పోరాడుతామని చెప్పారు



## రైతులచే ఓటర్ నమోదు చేయించిన సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ,మే,31(జనసముద్రం న్యూస్)వెల్దండ ఉమ్మడి మండల సింగిల్ విండోలో పలువురు రైతులచే ఓటరు నమోదును సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్ట వెంకటయ్యగౌడ్ చేయించారు, ఈ కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ చాలామంది రైతులకు సింగిల్ విండోలో ఓటు హక్కు గురించి తెలియక ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారు,అలాంటి రైతులకు అవగాహన కల్పించి సింగిల్ విండోలో ఓటరుగా నమోదు చేయించి తన ఉధారత్వాన్ని చాటుకున్నారు.



## కనుల పండుగగా హనుమాన్ శోభాయాత్ర

**- హనుమాన్ నామస్మరణతో మార్మోగిన**

**తిమ్మాపూర్ చింతలపల్లి**



ఎల్కతుర్తి మే 30 జనసముద్రం న్యూస ఎల్కతుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర కనుల పండుగగా నిర్వహించారు. ముందుగా హనుమాన్ స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ లో హనుమాన్ చిత్రపటాన్ని ఉంచి హనుమాన్ నామస్మరణ చేస్తూ డీజే చప్పులతో గ్రామంలో కలియ తిరిగారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు మాట్లాడుతూ ఎప్పుడూ లేని విధంగా తిమ్మాపూర్ గ్రామంలో హనుమాన్ శోభాయాత్రను పెద్ద ఎత్తున నిర్వహించి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ విధంగానే ప్రతి సంవత్సరం గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.